అనుదినం జనస్వరం
www.navatelangana.com
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
ఆదిలాబాద్, నిర్మల్, మంచిర్యాల
కుమురం భీం-ఆసిఫాబాద్
సోమవారం 08 మే 2023

జేపీఎస్‌లకు సర్పంచుల సంఘీభావం

నవతెలంగాణ-జన్నారం

జూనియర్ పంచాయతీ కార్యదర్శుల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తామని, జన్నారం వైస్ ఎంపీపీ సుతారి వినయ్ కుమార్, సర్పంచుల సంఘం అధ్యక్షుడు జాడి గంగాధర్, ఏఎంసి మాజీ ఛైర్మన్ సతీష్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోనీ ఎంపీడీఓ కార్యాలయ ఆవరణంలో, పది రోజులుగా నిరవాదిక సమ్మె చేస్తున్న జూనియర్ పంచాయతీ కార్యదర్శులకు మండల సర్పంచుల సంఘం ఆధ్వర్యంలో సంఘీభావం ప్రకటించారు. ప్రభుత్వం స్పందించి వెంటనే, వారి సమస్యలను పరిష్కరించడానికి ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గోట్ల రాజేష్ యాదవ్, కోఆప్షన్ సభ్యులు మున్వార్ అలీ ఖాన్, ఎంపీటీసీల ఫోరం జిల్లా అధ్యక్షుడు మొహమ్మద్ రియాజుద్దీన్, బీఆర్ఎస్ జిల్లా అధికార ప్రతినిధి సీటిమల భరత్ కుమార్, స్థానిక సర్పంచ్ జక్కు భూమేష్, పార్టీ మండల ప్రధాన కార్యదర్శి సూర్య జనార్ధన్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ రజాక్, నాయకులు గంగారెడ్డి పాల్గొన్నారు.

రెండో విడత గొర్రెల పంపిణీని సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-కౌటాల

రెండో విడత గొర్రెల పంపిణీ కార్యక్రమాన్ని లబ్దిదారులు సద్వినియోగం చేసుకోవాలని యాదవ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు, బీఆర్ఎస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి, కుమురంభీం జిల్లా జడ్పీటీసీల సంఘం అధ్యక్షుడు అరిగెల నాగేశ్వర్‌రావు అన్నారు. ఆదివారం మండలకేంద్రంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గతంలో మధ్యవర్తులను నమ్మి యాదవులు చాలా మోసపోయారని, ఇప్పుడు అలాంటి పరిస్థితి ఉండదని, రాష్ట్రస్థాయి పరిశీలకుని సమక్షంలో చంద్రాపూర్ జిల్లాలో వినియోగదారుని సమక్షంలో గొర్రెలను కొనుగోలు చేసి లబ్దిదారులకు అందజేయనున్నట్టు తెలిపారు. మోసపోతామనే అపనమ్మకంతో పథకాన్ని నిరుపయోగం చేసుకోకుండా అర్హులైన యాదవులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఆయన వెంట యాదవ సంఘం మండలాధ్యక్షుడు గట్టయ్య ఉన్నారు.

కాంగ్రెస్‌లోకి కంది శ్రీనివాస్‌రెడ్డి ..!

- తొమ్మిది నెలల్లోనే బీజేపీని వీడి హస్తం గూటికి
- ఆ పార్టీ నేతలతో పొసగకపోవడంతోనే బయటకు
- నేడు ప్రియాంకగాంధీ సమక్షంలో చేరిక
- ఆదిలాబాద్‌లో ఆసక్తికరంగా మారుతున్న రాజకీయాలు

బీజేపీ రాష్ట్ర నాయకుడు కంది శ్రీనివాస్‌రెడ్డి హస్తం గూటికి చేరబోతున్నారు. సోమవారం హైదరాబాదులో నిర్వహించనున్న కాంగ్రెస్ సభలో ఆ పార్టీ అగ్రనేత ప్రియాంకగాంధీ సమక్షంలో కాంగ్రెస్ కండువా కప్పుకునేందుకు సిద్ధమయ్యారు. ఆదివారం ఆదిలాబాద్‌లో ఆ పార్టీ జిల్లా ముఖ్య నాయకులతో ఆదిలాబాద్‌లో భేటీ అయిన శ్రీనివాస్‌రెడ్డి తన అనుచరవర్గంతో హైదరాబాదు బయలుదేరి వెళ్లనున్నారు. బీజేపీలో సుమారు తొమ్మిది నెలల పాటు క్రియాశీలకంగా పనిచేసిన ఈయన అనతి కాలంలోనే ఆ పార్టీని వీడటం జిల్లాలో చర్చనీయాంశంగా మారింది. బీజేపీలోని జిల్లా స్థాయి ముఖ్య నాయకులతో పొసగకపోవడం..వారి వైఖరిని బీజేపీ అధిష్టానం దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకోకపోవడంతోనే కాషాయం వీడి కాంగ్రెస్‌లో చేరాలని నిర్ణయించుకున్నట్లు తెలిసింది. మరోపక్క కాంగ్రెస్ అధిష్టానం రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసేందుకు టికెట్ హామీనివ్వడంతోనే పార్టీలో చేరేందుకు నిర్ణయించుకున్నారని ప్రచారం జరుగుతుండగా.. అదే పార్టీలోని జిల్లా స్థాయి ముఖ్య నాయకులు మాత్రం కాంగ్రెస్‌లో ముందస్తు టికెట్ హామీలంటూ ఉండవని చెబుతుండటం ప్రాధాన్యం సంతరించుకుంది.



నవతెలంగాణ- ఆదిలాబాద్ ప్రాంతీయ ప్రతినిధి

బీజేపీ నాయకుడు కంది శ్రీనివాస్‌రెడ్డి ఆ పార్టీని వీడటం ఆసక్తికరంగా మారింది. అమెరికా నుంచి ఆదిలాబాద్‌కు వచ్చిన కొద్ది రోజుల్లోనే బీజేపీలో చేరిన ఆయన రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో ఆదిలాబాద్ నుంచి పోటీ చేసేందుకు రంగం సిద్ధం చేసుకున్నారు. అప్పటికే ఆదిలాబాద్ నియోజకవర్గంలో ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు పాయల్‌శంకర్, రాష్ట్ర కార్యవర్గసభ్యురాలు సుహాసినిరెడ్డి ఆ పార్టీలో కీలకంగా వ్యవహరిస్తూ రానున్న ఎన్నికల్లో పోటీ చేసేందుకు ఎవరికి వారు సన్నద్ధమవుతుండగా .. అమెరికా నుంచి వచ్చి బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా సమక్షంలో సుమారు తొమ్మిది నెలల క్రితం కాషాయ కండువా కప్పుకున్నారు. అప్పటి నుంచి ఆ పార్టీలో క్రియాశీలకంగా పనిచేశారు. తనకంటూ ఓ గ్రూపును తయారుచేసుకొని నియోజకవర్గ వ్యాప్తంగా విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. బీజేపీ అధిష్టానం పెద్దలతో మంచి పరిచయాలు ఉన్నాయని రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో తనకే టికెట్ వస్తుందని ధీమా వ్యక్తం చేస్తూ విస్తృతం ప్రచారం చేపట్టారు. తాజాగా తక్కువ కాలంలోనే ఆ పార్టీని వీడి హస్తం గూటికి చేరడం చర్చనీయాంశంగా మారింది. నియోజకవర్గంలో అప్పటికే రెండు గ్రూపులు ఉండగా..ఈయన రాకతో బీజేపీలో మూడో గ్రూపు తయారైంది. ఈ క్రమంలో ఈ గ్రూపుల మధ్య పలుమార్లు గొడవలు, వాగ్వివాదాలు జరగడంతో ఈ విషయం ఆ పార్టీ అధిష్టానం దృష్టికి వెళ్లింది. తన వ్యతిరేక వర్గంపై శ్రీనివాస్‌రెడ్డి పలుమార్లు అధిష్టానం పెద్దలకు ఫిర్యాదు చేసినా వారు పట్టించుకోలేదని తెలుస్తోంది. దీంతో నిరాశకు గురైన ఆయన పార్టీని వీడి కాంగ్రెస్‌లో చేరేందుకు నిర్ణయించుకున్నట్లు తెలిసింది.

ఇప్పటికే మూడు గ్రూపులు..!

మరోపక్క నియోజకవర్గంలో ఇప్పటికే ఆ పార్టీలో మూడు గ్రూపులు కొనసాతుండటం.. ఆయా గ్రూపులకు చెందిన కీలక నాయకులందరూ టికెట్ కోసం ఎవరికి వారు ప్రయత్నాలు చేస్తుండటం ప్రాధాన్యంశంగా మారింది. గత అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసిన ప్రస్తుత టీపీసీసీ ప్రధాన కార్యదర్శి గండ్రత్ సుజాత మరోసారి పోటీకి సిద్ధమవుతుండగా.. పార్టీ జిల్లా అధ్యక్షుడిగా ఉన్న సాజిద్‌ఖాన్ సైతం ఈ సారి అసెంబ్లీ బరిలో నిలవాలని భావిస్తున్నారు. సీనియర్ నాయకుడు, మాజీ మంత్రి రాంచంద్రారెడ్డి వర్గం నుంచి మాజీ మార్కెట్ కమిటీ ఛైర్మెన్ సంజీవరెడ్డికి టికెట్ ఇప్పించి అసెంబ్లీ బరిలో నిలిపేందుకు సిద్ధమవుతున్నట్లు ప్రచారం జరుగుతోంది. మరోపక్క శ్రీనివాస్‌రెడ్డికి కూడా రాంచంద్రారెడ్డి మద్దతు ఉన్నట్లు తెలుస్తోంది. తాజాగా ఆశావహుల జాబితాలో శ్రీనివాస్‌రెడ్డి చేరినట్లవుతోంది. మరోపక్క ఆదివారం ఆయన మాజీ మంత్రి రాంచంద్రారెడ్డి, పార్టీ జిల్లా అధ్యక్షుడు సాజిద్‌ఖాన్‌ను మర్యాదపూర్వకంగా కలిసి తన చేరిక విషయమై ప్రస్తావించినట్లు తెలిసింది.

టికెట్ హామీ లభించిందా..?

కాంగ్రెస్ పార్టీలో ఎవరికి వారు టికెట్ దక్కించుకొని అసెంబ్లీ బరిలో నిలువాలని ప్రయత్నాలు ముమ్మరం చేస్తుండగా.. కాంగ్రెస్ పార్టీ అధిష్టానం రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో టికెట్ హామీనివ్వడంతోనే కంది శ్రీనివాస్‌రెడ్డి కాంగ్రెస్‌లో చేరుతున్నారని తన అనుచరవర్గం చెబుతోంది. రాహుల్‌గాంధీ టీంతో పాటు రాష్ట్ర అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి కూడా హామీనివ్వడంతోనే హస్తం పార్టీలో చేరుతున్నట్లు ప్రచారం జరుగుతోంది. మరోపక్క కాంగ్రెస్‌లో ముందస్తు టికెట్ల హామీలేమీ ఉండవని జిల్లాకు చెందిన ఆ పార్టీ నాయకులు స్పష్టం చేస్తున్నారు.కాంగ్రెస్ పార్టీ సముద్రం లాంటిదని ఎవరైనా రావచ్చుని.. పార్టీలో ముందస్తుగా ఎవరికీ టికెట్ హామీలంటూ ఉండబోవని చెబుతున్నారు. మరోపక్క శ్రీనివాస్‌రెడ్డికి టికెట్ ఇస్తామని పార్టీ అధిష్టానం పెద్దలు ఎలాంటి హామీలు ఇవ్వలేదని కాంగ్రెస్‌కు చెందిన ఓ కీలక నాయకుడు వ్యాఖ్యానించడం ప్రాధాన్యం సంతరించుకుంది. ఈ క్రమంలో కాంగ్రెస్‌లో ఎవరికి టికెట్ వస్తుందో.. ఎవరు పోటీ చేస్తారోననేది ఎన్నికల వరకు వేచిచూడాల్సిన పరిస్థితి నెలకొంది.

షార్ట్‌సర్క్యూట్‌తో రెండిండ్లు దగ్ధం

నవతెలంగాణ-కౌటాల



మండలంలోని ముత్తంపేట గ్రామంలో శనివారం అర్ధరాత్రి షాట్‌సర్క్యూట్‌తో రెండు ఇండ్లు పూర్తిగా కాలిపోగా బాధితులు కట్టుబట్టలతో బయటకు వెళ్లారు. ఆ గ్రామానికి చెందిన బెండారె వాగు, బెండారె నాందేవ్ ఇద్దరు అన్నదమ్ముల ఇండ్లు ప్రక్కప్రక్కనే ఉండగా శనివారం రాత్రి భోజనం అనంతరం అందరు పడుకున్నారు. సుమారు 12:30 గంటల ప్రాంతంలో ఒక్కసారిగా ఇంటి చుట్టుప్రక్కల మంటలు చెలరేగాయి. అంది గమనించిన స్థానికులు వెంటనే వారి ఇంటికెళ్లి వారిని లేపగా వారు లేవకపోవడంతో ఇంటి తలుపు పగులగొట్టి ఇంటిలోని వారిని బయటకు తీసుకొచ్చారు. ఇంటి యజమానులకు ఏం జరుగుతుందో తెలుసుకొనే లోపే రెండు ఇండ్లు మొత్తం పెద్దగా మంటలు చలరేగాయి. మంటలకు రెండు ఇండ్లలో ఉన్న గ్యాస్ సిలిండర్‌లు సైతం పేలడంతో మంటలు మరింత పెరిగాయి. యువకులు పోలీసులకు సమాచారం అందించడంతో స్థానిక సీఐ సాదిక్‌పాషా వెంటనే అక్కడికి చేరుకొని గ్రామ పంచాయతీ ట్యాంకర్‌తో యువకుల సాయంతో మంటలు ఆర్పే ప్రయత్నం చేశారు. చుట్టుప్రక్కల ఇండ్లకు మంటలు వ్యాపించకుండా అందరిని జాగ్రత్తలు తీసుకున్నారు. ఫైరింజన్ రావడంతో ఫైర్ సిబ్బంది సీఐ సాదిక్‌పాషా, స్థానిక యువకులు మంటలు ఆర్పేందుకు శాయశక్తుల కృషి చేసి ఉదయం 4:30 గంటలకు మంటలను అదుపులోకి తెచ్చారు. అగ్ని ప్రమాదం జరిగిన వెంటనే స్పందించి పోలీసులకు సమాచారం అందించి సాయమందించిన స్థానిక యువకులను సీఐ అభినందించారు. వేసవికాలంలో అగ్ని ప్రమాదాలు జరిగే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని, ప్రతి ఒక్కరు జాగ్రత్తలు తీసుకోవాలని, ఇంటిలో విద్యుత్ తీగలు నాణ్యమైనవి అమర్చుకోవాలని, నిప్పు ఇంటి వద్ద లేకుండా చూసుకోవాలని ఆయన సూచించారు. కాగా బాధితులు కట్టుబట్టలు తప్పా ఇంటిలోని ఏ సామగ్రి, ధాన్యం, బట్టలు, నగదు, ప్రతి వస్తువు కాలి బూడిదయ్యాయి. బాధిత కుటుంబాలను సర్పంచ్ ఆదె శ్రీనివాస్, కార్యదర్శి సాయికృష్ణ, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు ఆదె వసంత్‌రావు, పలువురు తక్షణ సాయం అందజేశారు.

అన్ని విధాలుగా ఆదుకుంటాం : ఎమ్మెల్యే కోనేరు కోనప్ప

అగ్నికి ఆహుతైన రెండు ఇండ్ల బాధితులను ఎమ్మెల్యే కోనేరు కోనప్ప ఆదివారం పరామర్శించి అన్ని విధాలుగా ఆదుకుంటామని వారికి భరోసా కల్పించారు. ప్రభుత్వం నుండి అన్నదమ్ములు ఇద్దరికి ప్రభుత్వ సాయం క్రింద రూ.మూడు లక్షలతో ఇండ్ల నిర్మాణం కోసం మంజూరు చేయిస్తానని, తక్షణ సాయం క్రింద అన్నదమ్ములు ఇద్దరికి ఒక్కొక్కరికి రూ.10 వేలు, ఇంటి సామగ్రి, వంట గంజులు, బట్టలు అందజేశారు. వేసవికాలంలో అగ్ని ప్రమాదాలు ఎక్కువగా జరుగుతాయని, ముందుజాగ్రత్త చర్యలు తీసుకోవాలని పలువురికి సూచించారు. ఆయన వెంట ఎంపీపీ బసార్కర్ విశ్వనాథ్, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు ఆదె వసంత్‌రావు, సర్పంచ్ ఆదె శ్రీనివాస్, ఎస్‌సీసెల్ అధ్యక్షుడు డబ్బు బాపు, బీఆర్ఎస్ యువజన సంఘం అధ్యక్షుడు తాళ్లపెల్లి రవీందర్‌గౌడ్ ఉన్నారు.

బీసీలు ప్రియాంక గాంధీ సభను బహిష్కరించండి



నవతెలంగాణ-జన్నారం

బీసీలు హైదరాబాదులో ఈ నెల 8న నిర్వహించే ప్రియాంక గాంధీ సభను బహిష్కరించాలని బీసీ సంక్షేమ సమితి ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా కన్వీనర్ కోడూరు చంద్రయ్య, కో కన్వీనర్ కడారుల నరసయ్య అన్నారు. ఆదివారం ప్రెస్ క్లబ్‌లో పత్రికా విలేకరులతో మాట్లాడుతూ స్వాతంత్రం వచ్చిన సమయంలోనే 75 ఏళ్ల పూర్వమే చట్టసభలు అయినా శాసనసభ, పార్లమెంట్‌లలో బీసీలకు రిజర్వేషన్లు కల్పించవలసిన అగ్రవర్ణ నాయకులు, అయిన అప్పటి నెహ్రూ, లాల్ బహదూర్ శాస్త్రి, సర్దార్ వల్లభాయ్ పటేల్, మొరార్జీ దేశాయ్ లాంటి నాయకులు తమ అధికార అపేక్షతో బీసీలకు రిజర్వేషన్లు కల్పించకుండా, ఎస్సీ, ఎస్టీలకు మాత్రమే రిజర్వేషన్లు కల్పించి బీసీల మధ్య మా అగ్ర వర్ణ ధనిక కులాల మధ్యనే రాజకీయ పోటీ ఉండాలి అని భావించి బీసీ కులాల వారికి రాజకీయ అధికారం దక్కకుండా చూసుకొన్నారు. 75 ఏళ్లుగా ఎంతోమంది ప్రధాన మంత్రులుగా అగ్రవర్ణాల నాయకులు అధికారం చేపడుతూ వస్తున్నారు. అంతమంది అదే పద్ధతిని పాటిస్తూ బీసీలను రాజకీయ ఆర్థిక సంఘీక రంగాలలో అనగతొక్కుతూ వస్తున్నారన్నారు. ఇప్పుడు బీసీ కులాల సమాజం చైతన్యవంతము అయింది తిరుగుబాటు చేయడానికి సిద్ధంగా ఉన్నదన్నారు. అప్పటి కాంగ్రెస్ నాయకులు చేసిన తప్పును ఇప్పటి కాంగ్రెస్ నాయకులు సరిదిద్దుకోవడానికి చట్టసభల్లో బీసీల రిజర్వేషన్లపై పోరాటం చేయాల్సిన అవసరం ఉందన్నారు. కాంగ్రెస్ సభలు సమావేశాలు ఎక్కడ జరిగిన బీసీ సంక్షేమ సమితి ఆధ్వర్యంలో బహిష్కరిస్తామన్నారు. చట్టసభల్లో బీసీ రిజర్వేషన్ బిల్లుకై పోరాటం చేస్తూ కాంగ్రెస్ చేసిన పాపాలను కడిగేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో బీసీ సంక్షేమ సమితి కోకన్వీనర్లు, కాసెట్టి లక్ష్మణ్ మామిడి విజయ్ లక్ష్మీనారాయణ, శ్రీరాముల గంగాధర్ మూల భాస్కర్‌గౌడ్, కోడి జుట్టూ రాజన్న, బొజ్జల రాజన్న, ప్రవీణ్ పాల్గొన్నారు.

వాహనదారులు నిబంధనలు పాటించాలి

నవతెలంగాణ-పెంచికల్‌పేట్

వాహనదారులు నిబంధనలు పాటించాలని పెంచికల్‌పేట్ ఎస్సై విజయ్‌కుమార్ అన్నారు. ఆదివారం మండలకేంద్రంలోని ప్రధాన చౌరస్తా వద్ద వాహనాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వాహనాల ధృవీకరణ పత్రాలు పరిశీలించి వాహనదారులకు పలు సూచనలు చేశారు. ధృవీకరణ పత్రాలు సరిగా లేని వాహనాలకు జరిమానా విధించారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించాలన్నారు. మద్యం తాగి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తీసుకుంటామని, వాహన పత్రాలను వెంట ఉంచుకోవాలని వాహనదారులకు సూచించారు. ఆయనతో పాటు కానిస్టేబుల్ జైపాల్, పోలీస్‌సిబ్బంది పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి చెస్ పోటీలకు ఆహ్వానం

ఆసిఫాబాద్: రెబ్బెన మండలంలోని గోలేటిలో జూన్ 9, 10, 11 తేదీలలో జరిగే 33 జిల్లాల క్రీడాకారులతో రాష్ట్రస్థాయి పోటీలకు జిల్లా జడ్పి చైర్ పర్సన్ కోవలక్ష్మి, ఎమ్మెల్యే ఆత్రం సక్కులను జిల్లా చెస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆహ్వానించారు. ఈ సందర్భంగా అసోసియేషన్ ఆధ్వర్యంలో వారికి ఘనంగా సన్మానం చేశారు. జిల్లాలో చెస్ అభివద్ధి కోసం చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో చెస్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు కోట సుధాకర్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.సంపత్ కుమార్, వర్కింగ్ ప్రెసిడెంట్ మత్రాజ్ శ్రీనివాస రావు, జిల్లా ఉపాధ్యక్షుడు బోగే ఉపేందర్, ఆర్గనైజింగ్ కార్యదర్శి పోటు శ్రీధర్‌రెడ్డి, ఈసీ సభ్యులు తిరుపతి పాల్గొన్నారు.

డాబాలో దారుణం

- భర్త చేతిలో భార్య హతం

నవతెలంగాణ-వాంకిడి

మండలంలో శనివారం రాత్రి భర్త భార్యను హత్యచేయడంతో భార్య అక్కడికక్కడే మృతిచెందిన సంఘటన మండలంలోని డాబా గ్రామంలో చోటుచేసుకుంది. ఆదివారం సీఐ శ్రీనివాస్, ఎస్సై సాగర్ తెలిపిన వివరాల ప్రకారం 2015 బంబారా గ్రామానికి చెందిన అమృతతో డాబా గ్రామానికి చెందిన మారుతితో వివాహం జరిగింది. ఈ క్రమంలో భార్యభర్తల మధ్య గొడవలు జరుగుతుండేవని, ఈ విషయాన్ని తన చిన్న కుమార్తె అమృత తల్లిదండ్రులు లెండుగురె బాబాజీ-పోచుబాయికి అనేక సార్లు చెప్పింది. ఈ విషయాన్ని మృతురాలి తల్లిదండ్రులు డాబా గ్రామానికి వెళ్లి గొడవలు జరుగుతుండడంతో సర్పంచ్ ఆయన తల్లిదండ్రులతో అనేకసార్లు చెప్పిన అమృత భర్త మారుతి మద్యానికి బానిసై శనివారం రాత్రి తన ఇంటిలోని గొడ్డలితో భార్యను హత్యచేశాడు. ఈ విషయాన్ని బంబారా సర్పంచ్ అయుబ్ అమృత తల్లిదండ్రులకు చెప్పడంతో తల్లిదండ్రులు అక్కడికి వెళ్లి చూసే సరికి రక్తపు మడుగులో పడి ఉంది. అమృత భర్త ఆమెపై అక్రమ సంబంధం ఉందనే అనుమానంతోనే అదే గ్రామానికి చెందిన మోర్లె పోచుతో అక్రమ సంబంధం ఉందనే అనుమానంతోనే ఆమెను హత్యచేసినట్టు వారు వివరించారు. మృతురాలి తండ్రి లెండుగురె బాపూజీ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదుచేసినట్టు సీఐ శ్రీనివాస్, ఎఎస్సై సాగర్ తెలిపారు. మృతురాలికి ఒక కుమారుడు శంకర్(6), కుమార్తె అంజలి(4) ఉన్నారు.

కార్మికుల సొంతింటి పథకంపై కేటీఆర్ స్పందించాలి

నవతెలంగాణ-రామకృష్ణాపూర్

కార్మికుల సొంతింటి పథకంపై కేటీఆర్ స్పందించాలని సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ (సీఐటీయూ)డిప్యూటీ జనరల్ సెక్రటరీ నాగరాజ్ గోపాల్ డిమాండ్ చేశారు. ఆదివారం స్థానిక సీఐటీయూ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. సింగరేణి కార్మికులకు ముఖ్యమంత్రి కేసీఆర్ గత సింగరేణి ఎన్నికలకు ముందు స్వంతింటి పథకం అమలు చేస్తామని చెప్పి, ఆదివారం బెల్లంపల్లి ప్రాంతంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు వస్తున్న ఐటి శాఖ, మున్సిపల్ శాఖ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విషయంపై కోల్బెల్టు ప్రాంతంలో కార్మికులకు తీపి కబురు ఇవ్వాలని కోరారు. తెలంగాణ శాసనసభలో సింగరేణి కార్మికులకు ఆదాయ పన్ను రద్దు చేయాలని కోరారు. తెలంగాణ ప్రభుత్వం సింగరేణిని కోల్ ఇండియాలో అమలు చేస్తున్న అలవెన్స్‌లపై ఆదాయపన్ను మాఫీ అధికారులకు అమలు చేస్తూ కార్మికులకు మొండి చేయి చూపిస్తున్న యాజమాన్యంచే అమలు చేయుటకు ఆదేశాలు జారీ చేయించాలని అన్నారు. బీఆర్ఎస్ అనుబంధ సంఘం టీబీజీకేఎస్ గత సింగరేణి ఎన్నికల్లో గెలిచిన తర్వాత పది లక్షల వడ్డీ లేని రుణం ఇస్తామని చెప్పిన హామీ ఇప్పటికీ అమలు కాలేదని ఎద్దేవాచేశారు. కొత్తగా ఏర్పడిన క్యాతనపల్లి మున్సిపాలిటీ ప్రకారం ఇంటికిరాయి చెల్లించేలా, ఆలస్యం కాకుండా సమస్యలపై ఆదేశాలు ఇచ్చి సింగరేణి యాజమాన్యంచే అమలు చేయించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ అధ్యక్షులు ఎస్ వెంకటస్వామి, కార్యదర్శి అల్లి రాజేందర్, ఉపాధ్యక్షుడు రామగిరి రామస్వామి, అబ్బోజి రమణ, వడ్లకొండ ఐలయ్య, అలవల సంజీవ్ పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం

నవతెలంగాణ-జన్నారం

గ్రామాల అభివద్ధి లక్ష్యంగా బీఆర్ఎస్ ప్రభుత్వం పని చేస్తోందని ఖానాపూర్ ఎమ్మెల్యే రేఖ శ్యాం నాయక్ అన్నారు. ఆదివారం మండలంలోని కలమడుగు గ్రామంలో గత ఆరు నెలల క్రితం భారీ వర్షాలు వచ్చి గోదావరి పరివాహక ప్రాంతా రోడ్లన్నీ కొట్టుకుపోవడంతో ఆ రోడ్ల పునర్నిర్మాణానికి ఎమ్మెల్యే రేఖా నాయక్ పనులను ప్రారంభించారు. సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో అమలవుతున్న ప్రజా సంక్షేమ పథకాలు దేశంలో ఏ రాష్ట్రంలో కూడా అమలు చేయడం లేదన్నారు. ప్రజలు బీఆర్ఎస్ ప్రభుత్వానికి అండగా నిలవాలన్నారు. రైతులు యాసంగిలో పండించిన తడిచిన వరి ధాన్యాన్ని కూడా ప్రభుత్వం కొనుగోలు చేస్తుందన్నారు. రైతులు ఆందోళనకు గురి కావద్దన్నారు. రైతులను అన్ని విధాల ఆదుకోవడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో మండల వైస్ ఎంపీపీ సుతారి వినయ్ కుమార్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గోర్ల రాజేష్ యాదవ్, పార్టీ ప్రధాన కార్యదర్శి సులువ జనార్దన్, జిల్లా అధికార ప్రతినిధి సిటీ మల్ల భరత్ కుమార్, సర్పంచ్ల సంఘం మండల అధ్యక్షుడు జాడి గంగాధర్, ఏఎంసీ మాజీ చైర్మన్ ముత్యం సతీష్, నాయకులు గంగ రెడ్డి పాల్గొన్నారు,

జాగ్రత్తలతోనే ప్రమాదాల నివారణ

నవతెలంగాణ-కాగజ్‌నగర్

విద్యుత్ వినియోగదారులు జాగ్రత్తలు పాటించడంద్వారానే ప్రమాదాలను నివారించవచ్చుని, విద్యుత్ ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ట్రాన్స్‌కో ఏడీఈ శ్రీనివాస్ అన్నారు. ఆదివారం మండలంలోని జంబుగ విద్యుత్ సబ్‌స్టేషన్‌లో విద్యుత్ భద్రత వారోత్సవాల అవగాహన ముగింపు కార్యక్రమానికి ఆయన హాజరై మాట్లాడారు. విద్యుత్ భద్రతపై అవగాహన పెంచడం ద్వారా ప్రమాదాలను నివారించవచ్చున్నారు. విద్యుత్‌ను అవసరాలకు అనుగుణంగా వాడుకోవాలన్నారు. విద్యుత్ వాడకం పట్ల జాగ్రత్తగా ఉండి ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు సూచించారు. పొలంలో విద్యుత్ అంతరాయం ఏర్పడితే సిబ్బందికి సమాచారం అందించాలని పేర్కొన్నారు. తొందరపాటున సొంతంగా నిర్ణయాలు తీసుకుంటే ప్రమాదాల జరిగే అవకాశాలు ఉన్నాయన్నారు. రైతులు నీటిలో నిలబడి విద్యుత్ మోటర్లను, స్విచ్‌లను సంబంధిత పరికరాలను తాకరాదని సూచించారు. విద్యుత్ సమస్యలపై అందుబాటులోని ట్రాన్స్‌కో అధికారులకు, సిబ్బందికి ఫిర్యాదు చేయాలన్నారు. ఇండ్లలో, పొలాల్లో విద్యుత్ పరికరాలను నాణ్యమైనవి వాడాలని, విద్యుత్‌ను పొదుపుగా వాడుకోవాలని చెప్పారు. అనంతరం విద్యుత్ భద్రత వారోత్సవాల పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ట్రాన్స్‌కో ఏఈ జగన్, జేఎల్ఎం వెంకటేష్, సిబ్బంది తర్మని సంతోష్, నాయకులు బొమ్మెల కిషన్, ధర్ని రామన్న, గజ్జి శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఉద్యోగాలు కల్పించని ఓరియంట్ కంపెనీ మనకెందుకు..?

నవతెలంగాణ-కాసిపేట

మండలంలోని దేవాపూర్ ఓరియంట్ సిమెంట్ కంపెనీ నాలుగో ప్లాంట్ విస్తీర్ణలో భాగంగా ప్రారంభానికి విచ్చేస్తున్న ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి కేటీఆర్ స్థానికులకు ఉద్యోగాలు కల్పిస్తామని స్పష్టమైన హామీ ఇవ్వాలని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు వేముల కృష్ణ అన్నారు. కంపెనీలో భూములు కోల్పోయి 40 ఏండ్లుగా ఉపాధి దొరకక, పోరాటాలు చేస్తున్న ఆదివాసులపై కనీసం కనికరం లేకుండా యాజమాన్యం చూస్తుందని అన్నారు. ప్లాంట్ ఏర్పాటు అప్పటినుంచి ఇప్పటివరకు ఉద్యోగాల సంఖ్య అంతే ఉందని, ఇంతవరకు ఎలాంటి పర్మనెంట్, లోడింగ్ ఉద్యోగాలు కల్పించిన పాపాన పోలేదని ఆరోపించారు. వేల కోట్ల ప్రాజెక్టు తీసుకొచ్చామని ప్రజల్ని, యువతను మభ్యపెట్టడం తప్ప, వాటి వలన ఎలాంటి ఉపయోగం లేదని పేర్కొన్నారు. ఇంత వరకు ఎలాంటి ఉద్యోగాలు కల్పించిన దాఖలాలు లేవని ఆరోపించారు. స్పష్టమైన హామీ ఇస్తేనే తప్ప మండలంలో పర్యటించాలని, లేకుంటే పెద్ద ఎత్తున కాంగ్రెస్ నాయకత్వంలో స్థానిక యువత ఆధ్వర్యంలో అడ్డుకుంటామని హెచ్చరించారు. ఈ ప్రభుత్వం కార్పొరేటర్ సంస్థలకు కొమ్ముకాసేందుకే కేటీఆర్ పర్యటన అని అన్నారు.

అధికారంలోకి వస్తే తలాయి జల విద్యుత్ ప్రారంభిస్తాం

నవతెలంగాణ-బెజ్జూర్

బీజేపీ అధికారంలోకి వస్తే తలాయి జల విద్యుత్ కేంద్రాన్ని ప్రారంభిస్తామని పార్టీ సిర్పూర్ నియోజకవర్గ నాయకుడు పాల్వాయి హరీష్‌బాబు అన్నారు. మండలంలోని తలాయి గ్రామంలో పల్లెపల్లెకు పాల్వాయి గడపగడపకు బీజేపీ పాదయాత్ర కార్యక్రమాన్ని సిర్పూర్ బీజేపీ నాయకుడు డాక్టర్ పాల్వాయి హరీష్‌బాబు ఆదివారం ప్రారంభించారు. పల్లెపల్లెకు పాల్వాయి పాదయాత్ర కార్యక్రమం పాపన్నపేట నుండి ప్రారంభమై ఏటిగూడ వరకు కొనసాగుతుందని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో బీజేపీకి ఓటు వేసి అధికారంలోకి తీసుకురావాలని కోరారు. బీజేపీ అధికారంలోకి వచ్చిన తర్వాత చరిత్రలో కలిసిన తలాయి జల విద్యుత్ కేంద్రాన్ని ప్రారంభిస్తామని తెలిపారు. జల విద్యుత్ ద్వారా ఈ ప్రాంత అభివృద్ధి జరుగుతుందన్నారు. పల్లెపల్లెకు పాల్వాయి కార్యక్రమం ద్వారా గ్రామాల్లోని సమస్యలను తెలుసుకుంటున్నట్టు తెలిపారు. తన తండ్రి స్వర్గీయ పాల్వాయి పురుషోత్తంరావు పాలన అందిస్తానని ప్రజలకు తెలిపారు. అనంతరం గ్రామాల్లో బీజేపీ జెండాలను ఆవిష్కరించి తలాయి గ్రామంలోని హనుమాన్ ఆలయం, ముత్యాలమ్మ ఆలయాన్ని సందర్శించారు. ఆలయాల అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని ఈ సందర్భంగా తెలిపారు. ఆయన వెంట మాజీ జడ్పీటీసీ పాల్వాయి సుధాకర్‌రావు, బీజేపీ అధ్యక్షుడు జాడి దిగంబర్, బీజేపీ నాయకులు తాళ్ల రామయ్య, వసీకాస్, రాకేష్, బెనికి సుందర్ పాల్గొన్నారు.

మారుమూల గ్రామాల అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయం

నవతెలంగాణ-కెరమెరి

మారుమూల గ్రామాల అభువృద్దే ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే ఆత్రం సక్కు అన్నారు. ఆదివారం మండలంని సాంగ్వి గ్రామ పంచాయతీ పరిధిలోని రావుజీ గూడ వంతెనకు భూమి పూజ చేసి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మారుమూల గ్రామాలకు మౌలిక సదుపాయాలు కల్పించినప్పుడే గ్రామాలు అభివృద్ధి చెందుతాయని పేర్కొన్నారు. గ్రామాలకు రోడ్డు సౌకర్యం కల్పించి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండ చర్యలు చేపట్టేందుకు అన్ని విధాలా చర్యలు చేపడుతున్నామని తెలిపారు. సర్పంచ్ పలుమార్లు సంబంధిత గ్రామ సమస్యలను దృష్టికి తీసురావడంతో రోడ్డు, వంతెన మంజూరు చేసినట్లు తెలిపారు. సాంగ్వి నుండి కర్పెత గూడ వరకు మట్టి రోడ్డుకు రూ.96 లక్షలు, రావుజీ గూడ వంతెనకు రూ.2.50 కోట్లు మంజూరు చేశామన్నారు. రోడ్డు, వంతెన పనులు పూర్తయితే పరిసర గ్రామాలకు వర్షాకాలంలో రాకపోకలకు ఎలాంటి ఇబ్బందులు ఉండవన్నారు. రోడ్డు, వంతెన పనులు ప్రారంభం కావడంతో పరిసర గ్రామాల ప్రజలు హర్షంవ్యక్తం చేశారు. అనంతరం గ్రామ సర్పంచ్ తొడసం జగన్నాథ్ రావు ఆధ్వర్యంలో ఎమ్మెల్యేను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ పెందూర్ మోతీరాం, జడ్పీటీసీ సెడ్మకి ద్రుపత వైస్ ఎంపీపీ సయ్యద్ అబ్దుల్ కలాం, ఝరి సర్పంచ్ కుంరం నాణేశ్వర్, ఎంపీటీసీ కోట్నాక సకరాం పాల్గొన్నారు.

టీఏజీఎస్ రాష్ట్ర కమిటీలో జిల్లా వాసులకు చోటు

నవతెలంగాణ-ఆసిఫాబాద్

తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం రాష్ట్ర కమిటీలో ముగ్గురు జిల్లా వాసులకు చోటు లభించింది. భద్రాచలంలో శుక్ర, శనివారాలు రాష్ట్ర మూడో మహాసభలు నిర్వహించి 34 మంది సభ్యులతో నూతన కమిటీని ఎన్నుకున్నారు. మీడియం బాబురావు మరోసారి రాష్ట్ర అధ్యక్షునిగా ఎన్నిక కాగా జిల్లాకు చెందిన ముగ్గురికి రాష్ట్ర కమిటీలో చోటు లభించినట్లు నాయకులు వివరించారు. రాష్ట్ర కమిటీలో చోటు సంపాదించిన వారిలో జిల్లా అధ్యక్షులు కోరింగ మాలశ్రీ, ప్రధాన కార్యదర్శి నేర్పల్లి అశోక్, జిల్లా ఉపాధ్యక్షుడు కోట శ్రీనివాసులు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర మహాసభలో పలు తీర్మానాలు చేశారు. దీనిలో భాగంగా సాగులో ఉన్న అర్హులైన ప్రతి ఒక్కరికి పోడు పట్టాలు ఇవ్వాలని, జీఓ నెం.3 పునరుద్ధరించి ఉద్యోగాల భర్తీ చేపట్టాలని అన్నారు. కేంద్ర ప్రభుత్వం అడవులను ప్రయివేట్ వ్యక్తులకు కట్టబెట్టే విధంగా ఉన్న నూతన అటవీ పరిరక్షణ నియమాలు వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. 40 శాతం గిరిజనులు ఉన్న గ్రామాలను ఏజెన్సీలో కలపాలని, ఏజెన్సీ చట్టాలు కాపాడాలని అన్నారు. వలస ఆదివాసీలకు కుల ధృవీకరణ పత్రాలు ఇవ్వాలని, ఎస్సీ,ఎస్టీ బ్యాక్ లాగ్ పోస్టులు వెంటనే భర్తీ చేయాలని తీర్మానించారు. రాష్ట్ర కమిటీలో తమకు చోటు కల్పించడం సంతోషకరమని తమ మీద ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా పనిచేస్తామని జిల్లా నాయకులు పునరుద్ఘాటించారు.

కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం విక్రయించాలి

నవతెలంగాణ-లోకేశ్వరం

మండలంలోని రాయపూర్ కాండ్లీ గ్రామంలో ఆదివారం డీసీఎంఎస్ ఆధ్వర్యంలో వరి కొనుగోలు కేంద్రాన్ని పీఏసీఎస్ చైర్మెన్ రత్నాకర్‌రావు పలువురు మండల బీఆర్ఎస్ నాయకులతో కలిసి ప్రారంభించారు. రైతులకు మద్దతు ధర కల్పించేందుకు ప్రభుత్వం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలోనే పంటలను విక్రయించాలని అన్నారు. రైతులు చెమటోడ్చి పండించిన పంటలను దళారులు సరైన గిట్టుబాటు ధర చెల్లించడం లేదని అన్నారు. అంతే కాకుండా తూకంలో మోసగిస్తున్నారని గ్రహించిన సీఎం కేసీఆర్ ప్రభుత్వం ప్రతి గ్రామంలో మొక్కజొన్న, వరిధాన్యం కేంద్రాలను ప్రారంభిస్తోందని అన్నారు. ఈ కొనుగోలు కేంద్రాలను మండల రైతులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల బీఆర్ఎస్ కన్వీనర్ కరిపె శ్యామ్ సుందర్, వైస్ ఎంపీపీ మామిడి నారాయణరెడ్డి, మండల నాయకులు, రైతులు పాల్గొన్నారు.

పిడుగుపాటుతో ఒకరి మృతి

నవతెలంగాణ-బోథ్



పిడుగుపాటుతో ఒకరు మృతి చెందిన సంఘటన ఆదివారం బోథ్ మండల కేంద్రంలో చోటు చేసుకుంది. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. మండల కేంద్రానికి చెందిన తిరుపతిరెడ్డి వద్ద సుధాకర్(38) పాలేరుగా పనిచేస్తున్నాడు. రోజువారి లాగా చేనులో పనిచేస్తుండగా ఆదివారం మధ్యాహ్నం ఉరుములతో కూడిన భారీ వర్షం పడటంతో ఆయన ఇంటికి వస్తుండగా మార్గమధ్యంలో పిడుగుపాటు పడి అక్కడిక్కడే మృతి చెందాడు. సుధాకర్ ఉట్నూర్ మండలం యేందా గ్రామానికి చెందిన వాడు గత మూడు సంవత్సరాలుగా పాలేరు పని చేస్తూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు. ఒకే సారి ఇలా హఠ్మరణం చెందడంతో ఇంటికి పెద్ద దిక్కు కోల్పోయామని కుటుంబీకులు ఆందోళన చెందుతున్నారు. మృతుడికి భార్య, ఇద్దరు కూతుర్లు, ఒక కుమారుడు ఉన్నాడు.

టీఏజీఎస్ రాష్ట్ర కమిటీలో జిల్లా వాసులకు చోటు

నవతెలంగాణ-ఆసిఫాబాద్





తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం రాష్ట్ర కమిటీలో ముగ్గురు జిల్లా వాసులకు చోటు లభించింది. భద్రాచలంలో శుక్ర, శనివారాలు రాష్ట్ర మూడో మహాసభలు నిర్వహించి 34 మంది సభ్యులతో నూతన కమిటీని ఎన్నుకున్నారు. మీడియం బాబురావు మరోసారి రాష్ట్ర అధ్యక్షునిగా ఎన్నిక కాగా జిల్లాకు చెందిన ముగ్గురికి రాష్ట్ర కమిటీలో చోటు లభించినట్లు నాయకులు వివరించారు. రాష్ట్ర కమిటీలో చోటు సంపాదించిన వారిలో జిల్లా అధ్యక్షులు కోరింగ మాలశ్రీ, ప్రధాన కార్యదర్శి నేర్పల్లి అశోక్, జిల్లా ఉపాధ్యక్షుడు కోట శ్రీనివాసులు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర మహాసభలో పలు తీర్మానాలు చేశారు. దీనిలో భాగంగా సాగులో ఉన్న అర్హులైన ప్రతి ఒక్కరికి పోడు పట్టాలు ఇవ్వాలని, జీఓ నెం.3 పునరుద్ధరించి ఉద్యోగాల భర్తీ చేపట్టాలని అన్నారు. కేంద్ర ప్రభుత్వం అడవులను ప్రయివేట్ వ్యక్తులకు కట్టబెట్టే విధంగా ఉన్న నూతన అటవీ పరిరక్షణ నియమాలు వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. 40 శాతం గిరిజనులు ఉన్న గ్రామాలను ఏజెన్సీలో కలపాలని, ఏజెన్సీ చట్టాలు కాపాడాలని అన్నారు. వలస ఆదివాసీలకు కుల ధ్రువీకరణ పత్రాలు ఇవ్వాలని, ఎస్సీ,ఎస్టీ బ్యాక్ లాగ్ పోస్టులు వెంటనే భర్తీ చేయాలని తీర్మానించారు. రాష్ట్ర కమిటీలో తమకు చోటు కల్పించడం సంతోషకరమని తమ మీద ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా పనిచేస్తామని జిల్లా నాయకులు పునరుద్ఘాటించారు.

సహకరిస్తే.. సత్తా చాటుతా..!

నవతెలంగాణ-లోకేశ్వరం



ఉన్నత శిఖరాలకు చేరాలనే లక్ష్యం ఓ వైపు ఆర్థిక ఇబ్బందులు మరోవైపు అతనిలో ఉన్న ప్రతిభ కనికరించినప్పటికీ పేదరికం మాత్రం ఆ క్రీడాకారున్ని ముందుకుసాగనివ్వడం లేదు. ఎలాంటి కోచింగ్ లేకుండా పట్టుదలతో శ్రమించి అంతర్జాతీయ పోటీల్లో స్థానం సాధించినా, ఖర్చులకు డబ్బులు లేక ఆర్థిక చేయూత కోసం ఓ క్రీడాకారుడు ఎదురుచూస్తున్నాడు. సహకరిస్తే సత్తా చాటుతానని అంటున్నాడు. మండలంలోని మన్మద్ గ్రామానికి చెందిన చొండి సాయిరాజ్ ఖోఖోలో రాష్ట్ర, జాతీయ స్థాయి విభాగాలలో ప్రతిభ కనబర్చారు. ఇటీవలే నేపాల్ దేశంలోని ఫోక్రాలో జరిగే 7వ బ్లాక్ అంతర్జాతీయ క్రీడా పోటీలకు ఎంపికయ్యాడు. ఈ నెల 18 నుంచి 20 వరకు ఖోఖో పోటీలు జరుగనున్నాయి. అయితే వారిది నిరుపేద కుటుంబం కావడంతో క్రీడా పోటీలలో పాల్గొనడానికి నేపాల్ వెళ్లి రావడానికి రూ.50 వేల నుంచి లక్ష రూపాయల వరకు నగదు అవసరమవుతుందని, దాతలు ఎవరైనా ముందుకొచ్చి సాయం చేస్తే వెళ్లి తన సత్తా చాటుతానని తెలిపారు.

ఆర్టీసీ బస్టాండ్‌లో కమర్షియల్ స్థల పరిశీలన

నవతెలంగాణ-నిర్మల్

నిర్మల్ ఆర్టీసీ నిర్మల్ బస్టాండ్‌లో ఖాళీగా ఉన్న కమర్షియల్ స్థలాన్ని ఆదివారం మార్కెటింగ్, కమర్షియల్ అధికారి(సీటీఎం) విజయ్ కుమార్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. బస్టాండ్‌లోని ఖాళీ స్థలాన్ని వ్యాపారానికి ఇవ్వడానికి స్థలాన్ని పరిశీలించినట్లు తెలిపారు. కార్యక్రమంలో డిపో మేనేజర్ ఎన్.సాయన్న, అసిస్టెంట్ మేనేజర్ ఐ.రాజశేఖర్, స్టేషన్ మేనేజర్ జీఎస్ నారాయణ పాల్గొన్నారు.

పేదింటి ఆడపిల్ల పెండ్లికి సర్పంచ్ చేయూత

నవతెలంగాణ-తాంసి

పేదింటి ఆడపిల్ల పెండ్లికి ఆదివారం పుస్తెలు, మెట్టెలు అందించి, తాంసి సర్పంచ్ స్వప్న రత్నా ప్రకాష్ ఉదారతను చాటుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల కేంద్రానికి చెందిన ఎల్చల్ రమేష్ గత కొన్ని సంవత్సరాల కింద రోడ్డు ప్రమాదంలో మరణించారు. మృతునికి బార్య ఇద్దరు ఆడపిల్లలు ఉన్నారు బార్య కూలి పనులు చేసుకుంటూ ఇద్దరు ఆడపిల్లలు పిల్లలను పోషిస్తుందని అన్నారు. కనీసం ఉండటానికి ఇల్లు కూడా లేదని అద్దెకు ఉంటోందని అన్నారు. పెద్ద కూతురు పెళ్లి నిశ్చయం కాగా ఈ నెల పన్నెండో తేదీన పెళ్లి ఉందని అన్నారు. చేతిలో డబ్బులు లేకపోవడంతో తనను సంప్రదించిందని అన్నారు. కూతురు పెళ్లికి సాయం చేయమని కోరగా సోహదరిగా భావించి పెండ్లి కూతురుకు పెండ్లికి కావాల్సిన పుస్తెలు, మెట్టెలను పెండ్లి కూతురు తల్లికి అందించారు. ఉదారత చాటుకున్న గ్రామ సర్పంచ్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

ఘనంగా రేణుక ఎల్లమ్మ పట్నాలు

నవతెలంగాణ-కడెం

మండలంలోని ధర్మాజీపేట్ గ్రామంలో నిర్వహిస్తున్న రేణుక ఎల్లమ్మ పట్నాల ఉత్సవాల్లో భాగంగా ఆదివారం పోచమ్మ బోనాల పండుగ వేడుకలు గ్రామస్తులు కన్నుల పండువగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని మహిళలు, భక్తులు బోనాలు వండుకొని బోనాలను గ్రామంలోని పురవీధుల గుండా ఊరేగింపుగా పోచమ్మ ఆలయానికి వెళ్లి పోచమ్మ తల్లికి బోనాలు నైవేద్యాన్ని సమర్పించారు. మహిళలు భక్తులు ప్రత్యేకపూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. పోచమ్మ బోనాల ఉత్సవాలతో గ్రామంలో పూర్తిగా ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, మహిళలు పాల్గొన్నారు.

ధాన్యాన్ని త్వరగా అన్‌లోడ్ చేయాలి

నవతెలంగాణ-హాజీపూర్

కొనుగోలు కేంద్రాల నుండి వచ్చిన ధాన్యాన్ని త్వరగా అన్‌లోడ్ చేసి లారీలను తిరిగి కేంద్రాలకు పంపాలని అదనపు కలెక్టర్ మధుసూదన్‌నాయక్ మిల్లర్లకు సూచించారు. ఆదివారం మండలంలోని రైస్ మిల్లులు, కొనుగోలు కేంద్రాలను ఆర్డీఓ వేణుతో కలిసి అదనపు కలెక్టర్ పరిశీలించారు. కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు నాణ్యత ప్రమాణాలు పాటించి ధాన్యాన్ని త్వరగా మిల్లులకు పంపించాలని తెలిపారు. గన్ని సంచుల కోసం ముందుగానే సివిల్ సప్లై అధికారులకు సమాచారం ఇవ్వాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ రాజలింగు, అధికారులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి చెస్ పోటీలకు జిల్లా నాయకులకు ఆహ్వానం

నవతెలంగాణ-ఆసిఫాబాద్

రెబ్బెన మండలంలోని గోలేటిలో జూన్ 9, 10, 11 తేదీలలో జరిగే 33 జిల్లాల క్రీడాకారులతో రాష్ట్రస్థాయి పోటీలకు జిల్లా జడ్పీ చైర్ పర్సన్ కోవలక్ష్మి, ఎమ్మెల్యే ఆత్రం సక్కులను జిల్లా చెస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆహ్వానించారు. ఈ సందర్భంగా అసోసియేషన్ ఆధ్వర్యంలో వారికి ఘనంగా సన్మానం చేశారు. జిల్లాలో చెస్ అభివద్ధి కోసం చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో చెస్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు కోట సుధాకర్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.సంపత్ కుమార్, వర్కింగ్ ప్రెసిడెంట్ మల్రాజ్ శ్రీనివాస రావు, జిల్లా ఉపాధ్యక్షుడు బోగే ఉపేందర్, ఆర్గనైజింగ్ కార్యదర్శి పోటు శ్రీధర్‌రెడ్డి, ఈసీ సభ్యులు తిరుపతి పాల్గొన్నారు.

మెరుగైన వైద్యం అందించడమే ప్రభుత్వ లక్ష్యం

నవతెలంగాణ-తాంసి

ప్రతి మారుమూల గ్రామాల ప్రజలకు మెరుగైన వైద్యం అండిచడమే ప్రభుత్వ లక్ష్యమని బోథ్ ఎమ్మెల్యే రాథోడ్ బాపురావు అన్నారు. ఆదివారం భీంపూర్ మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రూ.13లక్షల నిధులతో నూతనంగా నిర్మించే ఫార్మసీ భవన నిర్మాణానికి గ్రామసర్పంచ్‌తో కలిసి భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైన తర్వాత మారుమూల గిరిజన, గ్రామీణ ప్రాంతాల్లో నివసిస్తున్న ప్రజలకు మెరుగైన వైద్యం అందించడం జరుగుతుందని అన్నారు. అందులో భాగంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఫార్మసీ భవన నిర్మాణం చేపట్టడం జరుగుతుందని అన్నారు. నిరుపేద కుటుంబాలకు చెందిన వారికి అన్ని రకాల వైద్యం ప్రభుత్వ దవాఖానలో అందుబాటులో ఉన్నాయని అన్నారు. కార్పొరేట్ దవాఖానకు దీటుగా ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాల్లో అన్ని సౌకర్యాలు టెస్ట్ లు చేయడం జరుగుతుందని అన్నారు. గర్భిణీ స్త్రీలు ప్రసవాలు ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాల్లో చేయించుకోవాలని సూచించారు. ప్రభుత్వం అందించే కేసీఆర్ కిట్లు తీసుకోవాలని అన్నారు. లబ్ధిదారులకు కేసీఅర్ కిట్లు అందించారు. ఈ



కార్యక్రమంలో సర్పంచ్ లింబాజీ పార్టీ కన్వీనర్ నాగయ్య, రైతు సమితి మండల కోఆర్డినేటర్ అనిల్, సర్పంచ్‌లు ఎంపీటీసీలు, నాయకులు పాల్గొన్నారు.

పోచమ్మ ఆలయ షెడ్డు నిర్మాణానికి భూమిపూజ



నవతెలంగాణ-ఆదిలాబాద్ అర్బన్

పట్టణంలోని కైలాస్‌నగర్‌లో పోచమ్మ తల్లి ఆలయ ఆవరణలో సుమారు రూ.5లక్షలతో నిర్మించనున్న షెడ్ నిర్మాణ పనులకు ఎమ్మెల్యే జోగు రామన్న ఆదివారం భూమిపూజ చేసి పనులను ప్రారంభించారు. కుల, మతాల మధ్య చిచ్చు పెట్టి బీజేపీ రాజకీయ పబ్బం గడుపుతోందని అన్నారు. దేవుడి పేరుతో రాజకీయాలు చేసే ఆ పార్టీ ఆలయాల అభివృద్ధికి చేసిందేమీ లేదని విమర్శించారు. అనంతరం ఆయన ఆలయంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ మేరకు ఎమ్మెల్యే జోగు రామన్న మాట్లాడుతూ సీఎం కేసీఆర్ సారథ్యంలో నియోజకవర్గంలోని ఆలయాల అభివృద్ధికి దాదాపు రూ.10కోట్లు వెచ్చించినట్లు తెలిపారు. బీఆర్ఎస్ పార్టీని హిందువుల వ్యతిరేక పార్టీగా చిత్రీకరించే ప్రయత్నాలు చేస్తున్న బీజేపీ ఆలయాల అభివృద్ధికి చేసిందేంటో చెప్పాలని ప్రశ్నించారు. అయోధ్యలో నిర్మిస్తున్న రామాలయానికి సైతం ప్రజల నుండి చందాలు వసూలు చేశారని గుర్తు చేసిన ఆయన తాను సైతం లక్ష రూపాయల విరాళాన్ని అయోధ్య రామాలయానికి అందజేసినట్లు వివరించారు. బీజేపీ కుల, మతాల మధ్య చిచ్చు పెడుతూ రాజకీయంగా లబ్దిపొందే ప్రయత్నాలు చేయడం తప్పితే ప్రజా సంక్షేమాన్ని పూర్తిగా విస్మరించిందని మండిపడ్డారు. తమ ప్రభుత్వం అన్ని వర్గాల వారికి అండగా నిలుస్తూ అందరి అభ్యున్నతే లక్ష్యంగా ముందుకు సాగుతోందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ చైర్మెన్ అడ్డి భోజారెడ్డి, బీఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు అలాల్ అజయ్, నాయకులు రామ్‌కుమార్, అశోక్, గంగారెడ్డి, దుర్గం శేఖర్, అతిక్ పాల్గొన్నారు.

అవినీతికి పాల్పడ్డ ఎమ్మెల్యేల జాబితా బయట పెట్టాలి

నవతెలంగాణ-నార్నూర్

దళితబంధు పథకంలో అవినీతికి పాల్పడ్డ ఎమ్మెల్యేల జాబితా బయట పెట్టాలని ఎమ్మార్పీఎస్ మండల ఇన్‌ఛార్జి జిల్లాపెల్లి నవీన్ మాదిగ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని ఎమ్మార్పీఎస్ నాయకులతో కలిసి అంబేద్కర్ విగ్రహం ఎదుట నల్ల గుడ్డలను మూతికి కట్టుకొని నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దళితబంధు పథకంలో అవినీతి, అక్రమాలు, కమిషన్లు తీసుకున్న ఎమ్మెల్యేల చిట్టా నా దగ్గర ఉందని సీఎం కేసీఆర్ స్వయంగా ప్రకటించడం జరిగిందని అన్నారు. దళితబంధులో అవినీతికి పాల్పడ్డ ఎమ్మెల్యే జాబితాను తక్షణమే బయట పెట్టాలని సీఎం కేసీఆర్‌ను డిమాండ్ చేస్తున్నామని అన్నారు. అలాగే రాష్ట్ర గవర్నర్ తక్షణమే అవినీతి పాల్పడ్డ ఎమ్మెల్యే లిస్టును సీఎం దగ్గర నుండి తెప్పించుకోవాలని ఇదే సందర్భంలో రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం అవినీతికి పాల్పడ్డ ఎమ్మెల్యేలపై సుమోటో కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. ఈ దళితబంధులో కమిషన్ల పేరుతో డబ్బులు తీసుకున్న ఎమ్మెల్యే అనుచరులు, తక్షణమే తిరిగి వారికి డబ్బులు ఇవ్వాలని బీఆర్ఎస్ పార్టీ నుండి వారిని వెంటనే బర్తరఫ్ చేయాలని అన్నారు. ఈ విషయంలో ప్రభుత్వం స్పందించని పక్షంలో ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మంద కృష్ణ మాదిగ పిలుపుమేరకు ఇదే అంశంపై ఈనెల 10న జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు

- దళితబంధు అవినీతిపై ఎమ్మార్పీఎస్ వినూత్న నిరసన



ధర్నా చేపడతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ నిరసన కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు మోరె శ్రీకాంత్, ఎమ్మార్పీఎస్ కోకన్వీనర్ శంకర్, మైలారం బాలాజీ, అల్మాటి కిరణ్, జిల్లాపెల్లి కిరణ్ పాల్గొన్నారు.

మొక్కజొన్న కొనుగోలు కేంద్రం ప్రారంభం

నవతెలంగాణ-దిలావర్‌పూర్

ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం, బన్సపల్లి ఆధ్వర్యంలో ఆదివారం మండల కేంద్రంలోని విజేత స్కూల్, చర్చి పరిసర ప్రాంతాల్లో మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని ప్రముఖ పారిశ్రామికవేత్త మురళీధర్‌రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా పీఏసీఎస్ చైర్మెన్ పీవీ.రమణారెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం రైతు పక్షపాతి అని, రైతు శ్రమపడి పండించిన పంటకు మద్దతు ధర లేక నిరాశకు గురికాకుండా ప్రభుత్వమే నేరుగా రైతుల వద్ద నుండి కొనుగోలు చేయడం అభినందనీయమని అన్నారు. రైతులు పండించిన పంటను దళారుల వద్ద అమ్మకుండా ప్రభుత్వ నిర్ణయించిన రూ.1962 మద్దతు ధరకు ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలో మాత్రమే మొక్కజొన్నలు అమ్మి లాభపడాలని సూచించారు. మొక్కజొన్న తేమ శాతం 14గా ఉండేలా చూసుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ పాల్దె అక్షర అనిల్, వైస్‌ఎంపీపీ జాదవ్ బాబురావు, ఎట శ్రవంతి, పీఏసీఎస్ సీఈఓ సుకుమార్, బీఆర్ఎస్ నాయకులు సరికెల గంగన్న, న్యూలోలం సర్పంచ్ ఒడ్నం



సరిత కృష్ణ, రైతులు పల్లె సుధాకర్‌రెడ్డి, కుంట భూమరెడ్డి, తోట రమాకాంత్, కోడె ముత్యం, పసుల శివరాం, ఎడ్డన్నోల్ల ముత్యం పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఆలయ తాత్కాలిక ఉద్యోగి మృతి

నవతెలంగాణ-బాసర



మండల కేంద్రానికి చెందిన ఆలయ తాత్కాలిక ఉద్యోగి గద్దల సాయిరాం(35) ఆదివారం రోడ్డు ప్రమాదంలో మృతి చెందినట్టు ధర్మాబాద్ పోలీసులు తెలిపారు. మండల కేంద్రానికి చెందిన సాయిబాబా, సాయిరాం ఆలయంలో తాత్కాలిక ఉద్యోగిగా పనిచేస్తున్నారు. ద్విచక్ర వాహనంపై ధర్మాబాద్ నుండి బాసరకు కిరాణా సామాను తీసుకువస్తుండగా సరిహద్దు చెక్‌పోస్ట్ వద్ద బైక్ అదుపుతప్పి గుంతలో పడిపోయింది. ఇద్దరికీ తీవ్ర గాయాలు కావడంతో స్థానికుల సహకారంతో ఇద్దరిని అంబులెన్స్‌లో బైంసా ఏరియా ఆస్పత్రికి తరలించారు. మార్గమధ్యంలో గద్దల సాయిరాం మృతి చెందినట్టు కుటుంబ సభ్యులు తెలిపారు. దీంతో కుటుంబ సభ్యులు రోదనలు మిన్నంటాయి. మృతుడికి భార్య, కూతురు, కుమారుడు ఉన్నారు.

కులవృత్తులు నిర్వీర్యం

నవతెలంగాణ-నిర్మల్

కులవృత్తులను బడా కార్పొరేట్ మాల్‌లు నిర్వీర్యం చేస్తున్నాయిన నిర్మల్ జిల్లా బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఎంబడి చంద్రశేఖర్ అన్నారు. జిల్లాకేంద్రంలోని సంఘ కార్యాలయంలో ఆదివారం మాట్లాడారు. జిల్లా వ్యాప్తంగా 74 శాతం బీసీ కుటుంబాలే ఉన్నాయని అన్నారు. వారంతా కులవృత్తులు చేసుకుంటుంటే గత 4 ఏండ్లుగా వారి పొట్ట కొట్టే విధంగా బడా షాపింగ్ మాల్‌లు జిల్లాకేంద్రంలో ఏర్పడుతున్నాయని అన్నారు. 2018లో నాయిబ్రాహ్మణుల కులవృత్తిలోకి ఇతరులు వచ్చారని అన్నారు. అలాగే ఇతర అన్ని కులవృత్తుల్లో కార్పొరేట్లు దూసుకువస్తున్నాయని అన్నారు. పెద్ద పెద్ద నగరాల్లో కూడా లేని పెద్ద పెద్ద షాపింగ్ మాల్స్‌ను నిర్మల్‌కు తీసుకువచ్చి ఇక్కడ ఉన్న చిన్న వ్యాపారుల పొట్టకొడుతున్నారని ఆవేదనవ్యక్తం చేశారు. వందల మందికి అన్నం పెట్టిన నటరాజ్ మిల్లు మూత పడుతుంటే ఆ రోజు ఒక్క రాజకీయ పార్టీ నాయకుడైనా మాట్లాడారా అని ప్రశ్నించారు. సమావేశంలో జిల్లా కోకన్వీనర్లు కత్రోజ్ అశోక్ చారి, కొట్టురి కిషన్, గౌరవ సలహాదారు ఖమ్మం నర్సిములు పాల్గొన్నారు.

అల్లూరి స్ఫూర్తితో దేశ రక్షణ కోసం పోరాడుదాం

నవతెలంగాణ-నిర్మల్



అల్లూరి సీతారామరాజు స్ఫూర్తితో దేశరక్షణ కోసం పోరాడుదామని ఐఎఫ్‌టీయూ రాష్ట్ర కార్యదర్శి కె.రాజన్న అన్నారు. అల్లూరి సీతారామరాజు 99వ వర్ధంతి సందర్భంగా నిర్మల్ జిల్లాకేంద్రంలోని గాజులపేట్‌లోని బాబ్జీ భవన్‌లో ఆదివారం అల్లూరి సీతారామరాజు చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కట్ల రాజన్న మాట్లాడారు. అల్లూరి తన పోరాటాలతో బ్రిటిష్ వారి గుండెల్లో నిద్రపోయారని అన్నారు. మన్యం ప్రజలను వీరులుగా తీర్చిదిద్ది బ్రిటిష్ వారికి కంటి మీద కునుకు లేకుండా చేశారని అన్నారు. బ్రిటిష్ వారు ఆయనను చంపారు కానీ ఆయన విప్లవస్ఫూర్తిని చంపలేరని తెలిపారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చి ఇన్నేండ్లవుతున్నా ఆదివాసులను ప్రభుత్వాలు పట్టించుకోవడం లేదని అన్నారు. కార్యక్రమంలో నాయకులు రాజేశ్వర్, కిషన్, గణేష్, సంతోష్, రషీద్ ఖాన్, మక్కజి పాల్గొన్నారు.

ఉద్యోగాలు కల్పించని ఓరియంట్ కంపెనీ మనకెందుకు..?

నవతెలంగాణ-కాసిపేట

మండలంలోని దేవాపూర్ ఓరియంట్ సిమెంట్ కంపెనీ నాలుగో ప్లాంట్ విస్తీర్ణలో భాగంగా ప్రారంభానికి విచ్చేస్తున్న ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి కేటీఆర్ స్థానికులకు ఉద్యోగాలు కల్పిస్తామని స్పష్టమైన హామీ ఇవ్వాలని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు వేముల కృష్ణ అన్నారు. కంపెనీలో భూములు కోల్పోయి 40 ఏండ్లుగా ఉపాధి దొరకక, పోరాటాలు చేస్తున్న ఆదివాసులపై కనీసం కనికరం లేకుండా యాజమాన్యం చూస్తుందని అన్నారు. స్పష్టమైన హామీ ఇస్తేనే తప్ప మండలంలో పర్యటించాలని, లేకుంటే పెద్ద ఎత్తున కాంగ్రెస్ నాయకత్వంలో స్థానిక యువత ఆధ్వర్యంలో అడ్డుకుంటామని హెచ్చరించారు. ఈ ప్రభుత్వం కార్పొరేటర్ సంస్థలకు కొమ్ముకాసేందుకే కేటీఆర్ పర్యటన అని అన్నారు.

గ్రామాల అభివృద్దే ప్రభుత్వ ధ్యేయం

నవతెలంగాణ-కెరమెరి



మారుమూల గ్రామాల అభువృద్దే ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే ఆత్రం సక్కు అన్నారు. ఆదివారం మండలంని సాంగ్వి గ్రామ పంచాయతీ పరిధిలోని రావుజీ గూడ వంతెనకు భూమి పూజ చేసి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మారుమూల గ్రామాలకు మౌలిక సదుపాయాలు కల్పించినప్పుడే గ్రామాలు అభివృద్ధి చెందుతాయని పేర్కొన్నారు. గ్రామాలకు రోడ్డు సౌకర్యం కల్పించి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండ చర్యలు చేపట్టేందుకు అన్ని విధాలా చర్యలు చేపడుతున్నామని తెలిపారు. సర్పంచ్ పలుమార్లు సంబంధిత గ్రామ సమస్యలను దృష్టికి తీసురావడంతో రోడ్డు, వంతెన మంజూరు చేసినట్లు తెలిపారు. సాంగ్వి నుండి కర్సెత గూడ వరకు మట్టి రోడ్డుకు రూ.96 లక్షలు, రావుజీ గూడ వంతెనకు రూ.2.50 కోట్లు మంజూరు చేశామన్నారు. రోడ్డు, వంతెన పనులు పూర్తయితే పరిసర గ్రామాలకు వర్షాకాలంలో రాకపోకలకు ఎలాంటి ఇబ్బందులు ఉండవన్నారు. రోడ్డు, వంతెన పనులు ప్రారంభం కావడంతో పరిసర గ్రామాల ప్రజలు హర్షంవ్యక్తం చేశారు. అనంతరం గ్రామ సర్పంచ్ తొడసం జగన్నాథ్ రావు ఆధ్వర్యంలో ఎమ్మెల్యేను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ పెందూర్ మోతీరాం, జడ్పీటీసీ సెడ్మకి ద్రుపత వైస్ ఎంపీపీ సయ్యద్ అబ్దుల్ కలాం, ఝరి సర్పంచ్ కుంరం నాణేశ్వర్, ఎంపీటీసీ కోట్నాక సకరాం పాల్గొన్నారు.

పీడీ క్రాంతి సేవలు అభినందనీయం

నవతెలంగాణ-ఖానాపూర్ రూరల్

వృత్తిపరంగా ఫిజికల్ డైరెక్టర్ అయినప్పటికీ ప్రభుత్వం ప్రత్యేకంగా నిర్వహిస్తున్న వేసవి కాల ప్రత్యేక శిబిరంలో ఇంగ్లీష్ బోధనపై పట్టున్న క్రాంతి విద్యార్థుల్లో ఇంగ్లీష్ నైపుణ్యాన్ని పెంపొందించేందుకు చేస్తున్న కృషి అభినందనీయమని పేట సంఘం జిల్లా ప్రచార కార్యదర్శి రమణరావు అన్నారు. ఆదివారం నియోజకవర్గ కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నిర్వహిస్తున్న వేసవికాల ప్రత్యేక శిబిరాన్ని ఆయన సందర్శించి మాట్లాడారు. జిల్లా కలెక్టర్ వరుణ్‌రెడ్డి, డీఈఓ రవీందర్‌రెడ్డిల ప్రత్యేక చొరవలతో ఈ ప్రత్యేక శిబిరాలు జిల్లాలో నిర్వహిస్తున్నట్టు తెలిపారు. అలాగే ఖానాపూర్‌లో నిర్వహిస్తున్న శిబిరం ప్రత్యేకతను చాటుకుందని అన్నారు. ఇక్కడ విద్యార్థుల హాజరు శాతం కూడా ఎక్కువ ఉందని ఆయన నిర్వాహకులను ఈ సందర్భంగా అభినందించారు. ఆయన వెంట పేట సంఘం అధ్యక్షుడు భోజన్న, స్థానిక వ్యాయమ ఉపాధ్యాయులు ఉన్నారు.

నేడు మొక్కజొన్న కొనుగోళ్లు ప్రారంభం

నవతెలంగాణ-ఇంద్రవెల్లి

స్థానిక వ్యవసాయ మార్కెట్ యార్డులో సోమవారం మొక్కజొన్న కొనుగోలు కేంద్రం ప్రారంభిస్తున్నట్టు పీఏసీఎస్ సీఈఓ దరమ్ సింగ్ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వం క్వింటాల్‌కు మద్దతు ధర రూ.1930 కొనుగోలు చేస్తోందని తెలిపారు. రైతులు తమ వెంట పట్టా పాస్ బుక్, బ్యాంకు అకౌంట్ జీరాక్స్ కాపీలను తమ వెంట తీసుకురావాలని ఆయన కోరారు.

విద్యుద్ఘాతానికి గురై పంచాయతీ కార్మికుని మృతి

నవతెలంగాణ-భైంసా

విద్యుద్ఘాతానికి గురై పంచాయతీ కార్మికుడు మృతి చెందిన సంఘటన తానూర్ మండలంలోని బోరిగాం గ్రామంలో చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామ పంచాయతీ భవనంలో విద్యుత్ సరఫరా లేకపోవడంతో పంచాయతీ కార్మికుడు భలేరావు రామ(50) మరమ్మత్తుల కోసం మిని ట్రాన్స్‌ఫార్మర్ వద్దకు వెళ్లి చూడగా, విద్యుద్ఘాతానికి గురై కింద పడ్డాడు. బలమైన గాయాలు కావడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. మృతునికి భార్య, ముగ్గురు ఆడపిల్లలు ఉన్నారు. మృత దేహానికి పోస్ట్ మార్టం నిర్వహించారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నట్టు తెలిపారు.

పెర్సాపేన్‌కు పెందోర్ వంశీయుల పూజలు

నవతెలంగాణ-నార్నూర్

మండలంలోని ధానుగూడ గ్రామంలోని ఆదివాసులు గుండాల శివారులో ఆరాధ్యదైవంగా కొలిచే పెర్సాపేన్ దేవుని ఆదివారం గాడ్పేరికర్ పెందోర్ వంశస్థులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. పాడిపంటలు పశువులు తమ కుటుంబ జాతి సుభిక్షంగా ఉండాలనే భావనతో ప్రత్యేకంగా ప్రతి ఏడాది పవిత్ర వైశాఖ మాసంగా భావించి కొత్తగా పెళ్లైన కొడళ్లను భేటీ కోర్యాడ్‌గా తయారు చేసి ఇంకా మూడు రోజుల పాటుగా కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో పెందోర్ భీంరావ్ పూజారి, పెందోర్ రఘునాథ్ పటేల్, పెందోర్ జాకేష్, పెందోర్ సుంగు, పెందోర్ యాదవ్ రావ్, భీంరావ్, యశ్వంత్ రావ్ పాల్గొన్నారు.

పేదింటి ఆడబిడ్డ పెండ్లికి అండగా ఉంటా

నవతెలంగాణ-జన్నారం

మండలంలోని పోన్కల్ గ్రామ పంచాయతీకి చెందిన ఎగ్గే శ్రావణి అనే నిరుపేద యువతికి ఈ నెల 14న వివాహం నిశ్చయించుకున్నారు. ఇండియా చాలెంజ్ డైరెక్టర్ బీఆర్ఎస్ ఖానాపూర్ నియోజకవర్గ నాయకులు బాధవత్ పూర్ణ చందర్ నాయక్ ఆదివారం వారి ఇంటికి వెళ్లి శ్రావణి తల్లి ప్రమీల, బంధువులతో మాట్లాడుతూ పెండ్లికి తన వంతుగా సాయాన్ని చేస్తానని హామీ ఇచ్చారు. అధైర్య పడొద్దని వారికి బరోసానిచ్చారు. ఈ కార్యక్రమంలో మహిళ నాయకురాలు కామెర కవిత, వసుంధర, స్థానిక బీఆర్ఎస్ నాయకులు, పూర్ణ యువసేన సభ్యులు పాల్గొన్నారు.

నేడు దేవాపూర్‌కు మంత్రి కేటీఆర్ రాక

నవతెలంగాణ-కాసిపేట

మండలంలోని దేవాపూర్ ఓరియంట్ సిమెంట్ ఫ్యాక్టరీ నాలుగో ప్లాంట్‌ను ప్రారంభించుటకు సోమవారం మంత్రి కేటీఆర్ రానున్నట్లు ఓరియంట్ సిమెంట్ అధికారులు ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

వాహనదారులు నిబంధనలు పాటించాలి

నవతెలంగాణ-పెంచికల్‌పేట్

వాహనదారులు నిబంధనలు పాటించాలని పెంచికల్‌పేట్ ఎస్సై విజయ్‌కుమార్ అన్నారు. ఆదివారం మండలకేంద్రంలోని ప్రధాన చౌరస్తా వద్ద వాహనాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వాహనాల ధృవీకరణ పత్రాలు పరిశీలించి వాహనదారులకు పలు సూచనలు చేశారు. ధృవీకరణ పత్రాలు సరిగా లేని వాహనాలకు జరిమానా విధించారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించాలన్నారు. మద్యం తాగి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తీసుకుంటామని, వాహన పత్రాలను వెంట ఉంచుకోవాలని వాహనదారులకు సూచించారు. ఆయనతో పాటు కానిస్టేబుల్ జైపాల్, పోలీస్‌సిబ్బంది పాల్గొన్నారు.

భరోసా సభకువెళ్లిన బీఎస్పీ నాయకులు

నవతెలంగాణ-ఆసిఫాబాద్

హైదరాబాదులోలోని సరూర్‌నగర్ మైదానంలో జరగనున్న బహుజన సమాజ్ పార్టీ తెలంగాణ భరోసా సభకు ఆదివారం ఆసిఫాబాద్ జిల్లా కేంద్రం నుండి ఆ పార్టీ నియోజకవర్గ అధ్యక్షుడు భుక్యా రాజు ఆధ్వర్యంలో కార్యకర్తలు హైదరాబాద్ కు తరలి వెళ్లారు. ఈ భరోసా సభకు ముఖ్య అతిథిగా జాతీయ అధ్యక్షురాలు మాయావతి హాజరుకానున్నారని తెలిపారు. నియోజకవర్గం నుండి కార్యకర్తలు అధిక సంఖ్యలో వెళ్లారు.